# సమగ్ర శిక్షా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం ఐదవ రోజుకు చేరుకున్న సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తూ చాలిచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా వారి సమస్యలు పరిష్కరించాలనే సోయి లేకపోవడం దారుణమన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు కూడా ఇవే కష్టాలు పడ్డారని,రేవంత్ రెడ్డి వారి సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు??కాంట్రాక్టు వ్యవస్థను తీసివేసి రెగ్యులర్ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి కాంట్రాక్టు కార్మికుల,అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఆదిశగా ఆలోచన చేయకపోవడం బాధాకరమని అన్నారు.రెండు లక్షల కోట్లతో మూసీనది ప్రక్షాళన చేస్తానంటున్న ముఖ్యమంత్రికి సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తే ఎంత ఖర్చు అవుతుందని ప్రశ్నించారు??ఎన్నో కష్టాలు పడి చదువుకుని ఉద్యోగాలు చేస్తూ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయకపోవడాన్ని తప్పు పట్టారు.వీరి సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేసి చర్చలకు పిలిచి వారి న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని,సమగ్ర శిక్షా ఉద్యోగులకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు











## జిల్లా కోర్టులో వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఎ.సుచరిత, కె. సాయిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ శిబిరంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయార్థులు సహా 500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించబడినట్లు వెల్లడించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎమ్మెస్సార్ రవిచంద్ర, యండి. సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, దూదిపాల రవి కూమార్, నల్లమల ప్రతిభ ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్, వైద్యులు దుర్గా ప్రసాద్, పుష్పలత తమ సిబ్బందితో కలిసి కార్యక్ర మానికి విశేష సహకారం అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు ప్రజలకు శ్రేయస్సును చేకూర్చడంలో, న్యాయవాదులు, న్యాయార్థుల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. న్యాయశాఖ సిబ్బంది నాయకులు రామిశెట్టి రమేష్ లగడపాటి సురేష్, దీకొండ రవికుమార్, రామకృష్ణ, ప్రమీల, మీనా కుమారి, రమణ, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం నుండి శబరిమలైకి రామారావు గురుస్వామి సైకిల్ యాత్ర

- గురుస్వామిని సత్కరించిన మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు దంపతులు
- సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్ష

**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**



బూదుకూరి రామారావు (పడవ) గురి స్వామి కొత్తగూడెం నుండి శబరిమలై వరకు సైకిల్ యాత్ర చేయబోతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు వారి ఇంటికి పిలిపించుకుని, రామారావు స్వామిని సత్కరించి, తమవంతు సహకారం అందించి, సైకిల్ యాత్ర విజయవంతం కావాలని హరిహర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు పద్మ చిన్నకుమారుడు, 8 సార్లు అయ్యప్ప మాలధారణ చేసిన కొల్లు సంతోష్ స్వామి, సతీష్ స్వామి, నాగమణి, మణికంఠ, హంపీ, సోనాక్షి, తాహేర, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

చలి తీవ్రత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్వర్గీయ కోనేరు నాగేశ్వర్ రావు గారి ఇంటి వద్ద, బస్టాండ్‌లో, పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో రోడ్ల పక్కన ఉండే ఎంతోమంది అనాథలు చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 రగ్గులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇలానే ప్రతి ఒక్కరు సమాజంలో ఎంతో మంది పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు ట్రస్ట్ చైర్మన్ లయన్ కోనేరు పూర్ణ చందర్ రావు, సీనియర్ లయన్ లీడర్ లయన్ మోరిసెట్టి మోహన్ రావు, లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి, కోశాధికారి లయన్ చెరుకు శ్రీనివాస్, లయన్ శ్రీశైలం జయ కుమార్, ఉపాధ్యాయుడు చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.